402 కోట్ల రూపాయల భారీ పరిపాలనా అనుమతులతో ఈ కళాశాల శాశ్వత క్యాంపస్ మంజూరైంది. అయితే ఇంత పెద్ద మొత్తం కేటాయించినప్పటికీ నిర్మాణం ఇప్పటివరకు పెండింగ్‌లోనే ఉండటం చాలా బాధాకరం. మండేపల్లి గ్రామంలో కళాశాల కోసం ప్రభుత్వం సుమారు 20 ఎకరాల భూమిని కేటాయించింది. కానీ ఇప్పటివరకు అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. దీనివల్ల కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలోనే తాత్కాలికంగా కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చడానికి అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఉన్న ఈ కళాశాలను అక్కడి నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించాలని అధికారులు ప్రతిపాదిస్తున్నారు. ఈ రకమైన మార్పులు విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి చాలా ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది. ఇప్పటికే కళాశాలలో ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర ముఖ్యమైన మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలి. ఒకవేళ ప్రైవేటు భవనాలకు మారుస్తే విద్యార్థులు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి మండేపల్లిలో కేటాయించిన స్థలంలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలి. పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేటీఆర్ గట్టిగా డిమాండ్ చేశారు. కొత్త క్యాంపస్ పనులు పూర్తిగా పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతులు ఇవ్వాలి. విద్యార్థులు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవీ జరగకుండానే కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడం సరికాదు. ఇలాంటి ఒత్తిడి చర్యల వల్ల విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కేటీఆర్ తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. కాబట్టి సంబంధిత అధికారులకు తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే యువతీ యువకులకు ఈ కళాశాల ద్వారా నాణ్యమైన సాంకేతిక విద్య అందుతోంది. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఈ కళాశాలపైనే ఆధారపడి ఉంది. అలాంటి గొప్ప విద్యా సంస్థను నిర్లక్ష్యం చేయడం భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేయడమే అవుతుంది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. యువతకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేటీఆర్ ఎప్పుడూ విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాటం చేస్తుంటారనే విషయం అందరికీ తెలిసిందే. సిరిసిల్ల ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది. ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన రాసిన ఈ లేఖ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి మండేపల్లి క్యాంపస్ నిర్మాణ పనులకు మోక్షం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. తాత్కాలిక భవనాల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు ఇలాంటి సమస్యలతో పోరాడాల్సి రావడం దురదృష్టకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని అందరూ కోరుతున్నారు. కేటీఆర్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని నిరంతరం పర్యవేచిస్తున్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. ఈ విషయంలో అధికార పార్టీ నేతలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. యువతకు టెక్నికల్ ఎడ్యుకేషన్ అందించడంలో జేఎన్టీయూ కాలేజ్ పాత్ర చాలా కీలకమైనది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఈ పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి. 402 కోట్ల రూపాయల నిధులు త్వరగా విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలి. మండేపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో శాశ్వత క్యాంపస్ నిర్మించి ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రైవేటు బిల్డింగ్స్‌కు మార్చే ఆలోచనలను ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలి. అగ్రహారంలోనే ఎలాంటి అంతరాయం లేకుండా తరగతులు జరిగేలా చూడాలి. కేటీఆర్ లేఖతోనైనా ప్రభుత్వంలో కదలిక వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. లేదంటే విద్యార్థులను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని తేల్చిచెబుతున్నారు.

## ఫైర్‌మన్‌లకు 'అగ్ని' పరీక్ష!

**విశాలభారతి, హైదరాబాద్ :** రాష్ట్ర అగ్నిమాపకశాఖలో ఫైర్‌మన్‌లు కొత్త పరీక్షలు ఎదుర్కొంటున్నారు. హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ పేరిట విధులు వదిలి ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే ఫైర్‌మన్‌లు ప్రమోషన్లు పొందాలన్నా, ఇంక్రిమెంట్లు తీసుకోవాలన్నా హెచ్‌వీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనే నిబంధన మేరకు నిరుడు ప్రభుత్వం జీవో89 తీసుకొచ్చింది. దీంతో ఎన్నో ఏండ్లుగా ఫైర్‌మన్‌గా, లీడింగ్ ఫైర్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న వారు కూడా ఆర్టీఏ కార్యాలయాలకు పరుగులు పెట్టాల్సి వస్తున్నదని వాపోతున్నారు. సీనియార్టీని పక్కనబెట్టి, నిస్వార్థ విధినిర్వహణను కాలదన్ని.. ఇలా ఏకపక్షంగా జీవోలు తేవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్న తమను ప్రభుత్వం ఇలా అవమానిచండం సరికాదని మండిపడ్డుతున్నారు. ఈ విషయంపై కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ఇంక్రిమెంట్లు, విధి నిర్వహణలో పనికి తగిన గుర్తింపుతో వచ్చే పదోన్నతుల హక్కులను అగ్నిమాపకశాఖ కాలరాస్తున్నట్టు ఫైర్‌మన్‌లు చెప్తున్నారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే ఆ ప్రాంతానికి మొదటగా చేరుకుని మంటలు అదుపు చేయడం, మంటల్లో చికుకున్నవారిని రక్షించడం, ఇతర సహాయక చర్యలు చేపట్టడం అగ్నిమాపక సిబ్బంది ప్రధాన బాధ్యతలు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల మధ్య ఫైర్‌మన్‌లు పనిచేయాల్సి ఉంటుంది.

# గజ్వేల్ తహసీల్దార్ సస్పెన్షన్

**రైతును అవమానించినందుకు..**

**విశాలభారతి, గజ్వేల్**



ఓ రైతు పట్ల అనుచితంగా ప్రవర్తించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిపై సస్పెన్షన్ వేటుపడింది. గజ్వేల్ మండలం మక్తమాసాన్‌పల్లికి చెందిన రైతు శాతం ఏసు (రాజు) తన భూ సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను కలిసి కోరగా.. 'నువ్వు బతికే ఉన్నవా?.. పురుగుల మందు తాగి సావలేదా?' అంటూ వెటకారంగా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. అదే కథనం ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. ఈ కథనంపై స్పందించిన కలెక్టర్ హైమావతి అధికారులతో విచారణ జరిపించారు. వారు ఇచ్చిన నివేదిక మేరకు ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతులు లేకుండా హెడ్‌క్వార్టర్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది.

# మైత్రీమార్గం




- ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రీ క్లీనిక్
- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు
- వారంలో ఒక రోజు గురువారం ప్రత్యేక వైద్య పరీక్షలు
- ఉపాధి మార్గాలనూ చూపుతున్న ప్రభుత్వం
- జిల్లాలో వంద మందికి పైగా ట్రాన్స్ జెండర్లు

**విశాలభారతి, సూర్యాపేట:**

టాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇన్నాళ్లు ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే ఆస్పత్రులకు వెళ్లేందుకు వెనుకడుగువేసే ట్రాన్స్‌జెండర్లు ఇప్పుడు ఎలాంటి బెరుకు లేకుండా వైద్యం చేయించుకునే వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మైత్రీ క్లీనిక్ ఏర్పాటు చేసింది. అంతేకాకుండా ట్రాన్స్‌జెండర్లు సంఘంలో ఎలాంటి వివక్ష కు గురి కాకుండా, వారి కాళ్లపై వారు నిలబడి బతికేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో కట్టుమిషన్ శిక్షణతోపాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ విధులు నిర్వహించేందుకు నియమించింది. ఈ నిర్ణయాలతో జిల్లాలోని సుమారు 100మం దికిపైగా ట్రాన్స్‌జెండర్లకు లబ్ధిక లగనుంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ట్రాన్స్‌జెండర్లకోసం ప్రత్యేకంగా మైత్రీ క్లీనిక్‌ను ఏర్పాటుచేశారు. దాని ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ప్రతీరోజు ప్రత్యేకంగా వైద్యసేవలందిస్తున్నారు. అంతే కాకుండా ట్రాన్స్‌జెండర్లను హైదరాబాద్‌లో ట్రాఫిక్ విధులు నిర్వహించేందుకు నియామకం చేశారు. వారికి ట్రాఫిక్ విధులు నిర్వహిం చే విషయంలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ బాధ్యతలు అప్పగించారు. అయితే ఏడాది క్రితం సూర్యాపేట కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజ్‌సనందలాల్‌పవార్ నిర్వహించిన మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమశాఖ సమావేశానికి ట్రా న్స్‌జెండర్లను ఆహ్వానించారు. ఆ సమావేశంలో ట్రాన్స్‌జెండర్లు తమకు ఏదైనా ఉపాధి అవకాశా లు కల్పించాలని కోరారు. భిక్షాటన చేయడం, ఇతర పనులు చేయడం ఇబ్బందిగా ఉందని, తమకంటూ సమాజంలో గౌరవం దక్కాలని, తా ము కూడా గౌరవప్రదంగా జీవించాలని, అందుకు ఏదైనా ఉపాధి మార్గం చూపించాలని కలెక్టర్‌ను కోరారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ తేజ్‌సనందలాల్‌పవార్ వెంటనే జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆఉధ్వర్యంలోని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు కుట్టు శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన నిధులను డీఎంఎఫ్‌టీ నుంచి మంజూరు చేశారు. దీంతో జిల్లాకేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ సమీపంలో మహిళా సాధికారిత ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు కుట్టు శిక్షణలో మెళకువలు నేర్పిస్తున్నారు. ఈశిక్షణ కొనసాగుతూనే ఉంది.

**ప్రత్యేకంగా ఓ వార్డు..**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మైత్రీ క్లీనిక్‌ను ఏర్పాటు చేసింది. ట్రాన్స్‌జెండర్ల వైద్య సేవల కోసం ఆస్పత్రిలో ఒక వార్డును ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌జెండర్లు అనారోగ్యానికి గురైన సమయంలో ఆస్పత్రికి వస్తే వారికి ప్రత్యేకంగా కేటాయించిన వార్డులో వైద్యులు వైద్య సేవలందిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ట్రా న్స్‌జెండర్లలో ఇప్పటి వరకు వందమంది వరకు ఆస్పత్రిలో వైద్యసేవలు పొందా రు. ప్రత్యేక వైద్య సేవలపై ట్రాన్స్‌జెండర్లకు అవగాహన లేకపోవడంతో వారు ఆస్పత్రిలో వైద్య సేవలు పొందేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం.

**వారంలో ఒక రోజు..**

ట్రాన్స్‌జెండర్లకు వారంలో ఒక రోజు (గురువారం) ప్రభు త్వ జనరల్ ఆస్పత్రిలోని ప్రత్యేక వార్డులో వారికి ప్రత్యేకంగా వైద్యసేవలందిస్తున్నారు. ఆ రోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్యులు, సిబ్బంది అందుబాటు లో ఉండి ట్రాన్స్‌జెండర్లకు అవసరమైన వైద్య సేవలందిస్తున్నారు.

# కురవిలో ఎస్టీ సెల్ కమిటీలకు జోష్

- తట్య తండాలో వంకుడోత్ నగేష్
- కొత్తూరు జిలో బానోత్ నూతన్ యజ్ఞ వాల్మీకి ఎన్నిక



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

కురవి మండలంలో ఎస్టీ సెల్ గ్రామ కమిటీల ఏర్పాటుకు వేగం పుంజుకుంది. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఎస్టీ సెల్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా గోపా నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా తట్య తండా, కొత్తూరు జి గ్రామాల్లో ఎస్టీ సెల్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. అర్హులైన ప్రతి పట్ట భద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**తట్య తండాలో వంకుడోత్ నగేష్ ఎన్నిక.**

తట్య తండా గ్రామ పంచాయతీలో గ్రామ పార్టీ అధ్యక్షులు లునవత్ హేమా నాయక్ అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులుగా వంకుడోత్ నగేష్‌ను ఎన్నుకున్నారు. గ్రామస్థాయిలో ఎస్టీ వర్గాలను సమన్వయం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జనరల్ సెక్రటరీ (డాక్టర్ సెల్) డాక్టర్ వీరన్న నాయక్, మండల నాయకులు గార్లపాటి భరద్వాజ్, బాధవత్ వీరన్న, బోడ లక్ష్మణ్ నాయక్, భూక్యా సీతారాం, భూక్యా దేవుసింగ్, జాటోత్ రవీందర్, తేజావత్ వీరన్న, భూక్యా వీరన్న, తేజావత్ సక్రం, లునవత్ వెంకన్న, తేజావత్ శ్రీను, లునవత్ కిసాన్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూరు జిలో బానోత్ నూతన్ యజ్ఞ వాల్మీకి ఏకగ్రీవ ఎన్నిక**

కురవి మండలం కొత్తూరు జి గ్రామ పంచాయతీ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా బానోత్ నూతన్ యజ్ఞ వాల్మీకిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ సూచనలు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో ఎస్టీ సెల్ కమిటీల ఏర్పాటు కొనసాగుతోందని మండల ఎస్టీ సెల్ అధ్య క్షులు భూక్యా గోపా నాయక్ తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బానోత్ నూతన్ యజ్ఞ వాల్మీకిని ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకో వాలని భూక్యా గోపా నాయక్ కోరారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులు బానోత్ వెంకన్న, జన్నుబోత్ అరవింద్, బట్టు కాస్నా, గంగారాబో యిన వెంకన్న, పంజా సంతోష్, కట్ల నవీన్, పంజా యాకయ్య, బానోత్ శ్రీను, బానోత్ బాబురావు, మాలోత్ మహేష్, వెంపటి శ్రీను, యుగేందర్ తది తరులు పాల్గొన్నారు.

## కురవి సిద్ధార్థ్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సందడి

- 16 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన 2006–07 ఎస్సెస్సీ బ్యాచ్
- జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ.. ఆత్మీయంగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండల కేంద్రంలోని సిద్దార్థ్ హైస్కూల్‌లో 2006-07 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. చదువుకున్న పాఠశాల ప్రాంగణంలోనే ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరడంతో పాఠశాలలో సందడి నెలకొంది. నాటి విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొక రు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి జీవితంలో ఏర్పడే స్నేహబంధాలు, గురువులతో ఉన్న అనుబంధం జీవితాంతం గుర్తుండిపోతాయని ఆయన పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు కేవలం కలుసుకునే కార్యక్రమాలు మాత్రమే కాకుండా.. తమకు విద్యాబు ద్ధులు నేర్పిన పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే వేదికలని అన్నారు.

**నాటి జ్ఞాపకాలు.. నేటి ఆత్మీయత**

పాఠశాల ఆవరణలో కలిసి చదువుకున్న రోజులను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశలో తమతో కలిసి నడిచిన స్నేహితులను మళ్లీ కలుసుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, అప్పటి సంఘటనలు, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. కొంతకాలం తర్వాత కలుసుకున్నప్పటికీ తమ మధ్య ఉన్న ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని ఈ సమ్మేళనం చాటిచెప్పింది. కార్యక్రమంలో సిద్దార్థ్ పాఠశాల యాజమాన్యం అల్వాల కార్తీక్ దంపతులు, కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మి రాజు నాయక్ దంపతులు, సీనియర్ జర్నలిస్ట్ ఆమెడ శ్రీధర్, నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి తదితరులు పాల్గొన్నారు. 2006-07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా పాఠశాల ప్రాంగణం నాటి జ్ఞాపకాలతో కళకళలాడింది. పాత మిత్రుల కలయికతో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరి సింది. ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ పాఠశాలతో తమ అనుబంధాన్ని కొనసాగించాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు.

## కురవిలో ఘనంగా దుర్గాదేవి ప్రతిష్ఠాపన పూజలు

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పాల్గొన్న ప్రముఖులు



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామివారి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కురవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో అమ్మవారి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన అభినందించారు.

**అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ దంపతులు**

కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మి రాజు నాయక్ దంపతులు దుర్గాదేవి మండపంలో నిర్వహించిన ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ సందర్భంగా కురవి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సంగెం రమాదేవి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కురవి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలతో మండల కేంద్రంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలతో ఉండాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు

## తెలంగాణకు ఆర్బీఐ ఊరట



**విశాల భారతి, హైదరాబాద్ :** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పటిష్ఠ పునాదులు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అవి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు కలిసొస్తున్నాయి. తాజాగా తెలంగాణ ఆర్థిక పరిస్థితిని సమీక్షించిన రిజర్వు బ్యాంకు.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే 'వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్' (స్వల్పకాలిక చేబదులు రుణాల) పరిమితిని ఏకంగా 13.5% పెంచడమే ఇందుకు నిదర్శనం. కేసీఆర్ హయాంలో స్థిరంగా బలమైన రెవెన్యూ వృద్ధి నమోదవడమే ఇందుకు కారణం. దీంతో ప్రభుత్వ తాతాలిక ఖర్చులు, రాబడుల మధ్య వ్యత్యాసా న్ని భర్తీ చేసేందుకు ఉపయోగపడే డబ్లూఎంఏ పరిమితి రూ.2,407 కోట్ల నుంచి రూ.2,733 కోట్లకు చేరింది. తద్వారా స్వల్పకాలిక నగదు నిర్వహణలో రేవంత్‌రెడ్డి సర్కార్‌కు అదనంగా రూ.326 కోట్ల వెసులుబాటు లభించింది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల వల్ల 202324 నాటికి తెలంగాణ రెవెన్యూ రాబడులు రూ.1,69,293 కోట్లకు పెరిగాయి. అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 202425 ఇవి రూ.1,67,804 కోట్లకు పడిపోయాయి. గత మూడేండ్లలో ఏటా సగటున రూ.1,65,662 కోట్ల రెవెన్యూ రాబడులు మాత్రమే వచ్చాయి. ఆర్బీఐ తాజాగా రాష్ట్ర డబ్లూఎంఏ పరిమితి పెంపునకు ఈ సగటే ప్రధాన ఆధారమైంది. అంటే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పటిష్ట ఆర్థిక సంసరణల వల్లే ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ప్రయోజనం దకింది.

## సంద్ర కలప అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



- అనుమతులు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత
- అనేపురం–గిరిపురం రోడ్డుపై పోలీసుల మెరుపు తనిఖీలు
- ఇద్దరు వ్యక్తుల గుర్తింపు.. ట్రాక్టర్, కలప అటవీశాఖకు అప్పగింత

**మరిపెడ విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

అక్రమ కలప రవాణాదారులకు మరిపెడ పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. అటవీ నిబంధనలను తుంగలో తొక్కి, ఎలాంటి అనుమతులు లేకుండా సంద్ర కలపను సూర్యాపేట వైపు తరలిస్తున్న మహీంద్రా ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా అనేపురం గిరిపురం రోడ్డుపై చేపట్టిన తనిఖీల్లో ఈ అక్రమ రవాణా గుట్టు రట్టయింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసుల కు అనుమానాస్పదంగా కనిపించిన మహీంద్రా ట్రాక్టర్‌ను అడ్డుకుని తనిఖీ చేయగా, అందులో సంద్ర కలపను తరలిస్తున్నట్లు గుర్తించారు. కలప రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీసులు ట్రాక్టర్‌ను వెంటనే స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న కలపను కూడా స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి సూర్యాపేట జిల్లాకు చెందిన గుగులోత్ రమేష్, దారావత్ సాయిలను పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకుండా అటవీ సంపదను తరలించేందుకు ప్రయత్నించిన వ్యవహారంపై అటవీశాఖ అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టనున్నారు.

**అక్రమ రవాణాకు చెక్!**

అటవీ సంపదను అక్రమంగా తరలిస్తూ ప్రభు త్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై మరిపెడ పోలీసులు నిఘా మరింత కట్టుదిట్టం చేశారు. అనుమతులు లేకుండా కలప రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పెట్రోలిం గ్‌ను ముమ్మరం చేయడంతో అక్రమ కలప రవాణా దారుల్లో కలకలం మొదలైంది.

## వీరభద్ర స్వామి సన్నిధిలో సత్యవతి రాథోడ్

- భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- స్వామివారి ఆశీస్సులు పొందిన మాజీ మంత్రి



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామివారి సన్నిధిలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కురవిలోని ప్రసిద్ధ వీరభద్ర స్వామి ఆలయాన్ని సం దర్శించిన ఆమె ముందుగా భద్రకాళి అమ్మవారిని, అనంతరం శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యవతి రాథోడ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆమె స్వామి వారి ఆశీస్సులు పొందారు. ప్రజలు సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కురవి వీరభ ద్ర స్వామి ఆలయానికి ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉండటంతో ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నేప థ్యంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం స్థాని కంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్థానిక నాయకులు, ప్రజాప్ర తినిధులు, కార్యకర్తలు ఆమెను కలిశారు. ఈ సం దర్భంగా పలువురు స్థానిక విషయాలను సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు ఆంగోత్, ఐలి నరహరి గౌడ్, శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రు నాయక్, కాకులబోడు తండా సర్పంచ్ బానోతు మల్సూర్, రేకులతాండ సర్పంచ్ లావణ్య వినోద్, బద్రు, నాగు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తూరులో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**విశాల భారతి , షాద్ నగర్:**

మహిమ కలిగిన బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తూరు బంగారు మైసమ్మ తల్లి అంటేనే మైమగళ్లదని తప్పకుండా ఆ తల్లి దీవెన లతో అందరూ మంచిగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌ డ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్దన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,బాలరాజు గౌడ్, చిలకమర్రి నరసింహ,పీర్ల గూడెం మహేష్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,పెద్ది రెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవాలయంలో నవరాత్రుల సందడి



**అడవిదేవులపల్లి విశాల భారతి :** అడవిదేవులపల్లి: మండలంలోని శ్రీ మహిషాసుర మర్దిని దేవాలయంలో శరణ నవరాత్రుల సందర్భంగా భక్తి శ్రద్ధలతో శ్రీ బాలా త్రిపుర సుందరి గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆల యానికి తరలివస్తున్నారు. అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ అయ్యగారు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు కల గాలని ప్రార్థిస్తున్నారు. శ్రీ మహిషాసుర మర్దిని అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. శరణ నవరాత్రుల సందర్భంగా ఆలయం భక్తులతో సందడిగా మారింది.

## నెహ్రూ నాయక్ కుటుంబంలో సత్యవతి రాథోడ్ ఆత్మీయ పలకరింపు

**మనవడు జన్మించిన శుభవేళ శుభాకాంక్షలు.. నూతన వస్త్రాల అందజేత**



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నెహ్రూ నాయక్ కుటుంబంలో మనవడు జన్మించిన శుభ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేసి, మనవడు జన్మించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించిన సత్యవతి రాథోడ్.. వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. నూతన శిశువు ఆయురారోగ్యా లతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ కుటుంబ సభ్యులు సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ కలయికతో కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు ఆంగోత్, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, బద్రు, వినోద్, బాణోత్ మల్సూర్‌తో పాటు ప్రముఖ రిపోర్టర్లు సురేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మలో కుల వివక్షకు తావెక్కడ

- దళిత మహిళలకు జరిగిన అవమానంపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి
- బాధితులకు న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**ఆలేరు, విశాల భారతి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో కులం పేరుతో దళిత మహిళలకు అవమానం జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ సంద ర్భంగా దళిత మహిళలకు జరిగిన అవమా నంపై వారు స్పందించారు. మహిళలను గౌరవించాల్సిన పండుగలో కుల వివక్షకు తావివ్వడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులకు, తెలంగాణ సంస్కృతి స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కులం ఆధారంగ అవమానించడం, వివక్ష చూపడం వ్యక్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. బతుకమ్మ పండుగ అందరిదని, ఇందులో పాల్గొనే హక్కు ప్రతి మహిళకు ఉందని స్పష్టం చేశారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

బతుకమ్మ అంటేనే బతుకుకు ప్రతీకగా నిలిచే పండుగ అని, అలాంటి పండుగలో కుల వివక్షకు చోటె క్కడని ప్రశ్నించారు. దళిత మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రాంగం చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మోటకొండూరు మండల ప్రధాన కార్యదర్శి క్యాసగళ్ల వంశీ, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్క సాయితేజ, యువసేన నాయకులు క్యాసగళ్ల సందీప్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మామిడాల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు వెంకట్, ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసగళ్ల భాను ప్రసాద్, కాసగళ్ల నరేష్, బొజ్జ సంయోగు, యశ్వంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విషాద కుటుంబానికి రెడ్యా నాయక్ పరామర్శ

- ముగ్గురి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి.. మృతదేహాలకు ఘన నివాళులు



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లింగ్యతాండ (బలపాల) గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన తీవ్ర కలచివేసింది. గ్రామానికి చెందిన బాణోత్ అనూషతో పాటు ఆమె ఇద్దరు పిల్లలు కుమారుడు విశాల్ కృష్ణ, కుమార్తె వర్షిణి భావిలో పడి మృతి చెందడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో లింగ్య తాండలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో ఉంచిన అనూష, ఆమె ఇద్దరు పిల్లల భౌతికకాయాలను మాజీ మంత్రి ధరంసోత్ రెడ్యా నాయక్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, జరిగిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజే సి, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కల్పించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని రెడ్యా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి సర్పంచ్ అయూబ్ పాషా, లింగ్యతాండ గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాగారం వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

- 'రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**మరిపెడ విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** మరిపెడ మండలం వీరారం గ్రామ పరిధిలోని అజ్మీర తండాకు చెందిన అజ్మీర కిషన్ ఆధ్వర్యంలో పెద్దనాగారం స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, గుడిపూడి నవీన్ రావు రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌తో పెద్దనాగారం స్టేజి పరిసర ప్రాంతాల ప్రజలకు, వాహనదారులకు ఇంధన సదుపాయం మరింత అందుబాటులోకి రానుంది.

## మృతురాలి కుటుంబానికి అండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

- సపావట్ సోమ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి
- కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం



**డోర్నకల్ విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన సపావట్ సోమ్లి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సోమ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న సత్యవతి రాథోడ్, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు ఆంగోత్, బోడ శ్రీను, సపావట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగ్యతాండ విషాద కుటుంబానికి సత్యవతి రాథోడ్ పరామర్శ

- అనూష, ఇద్దరు చిన్నారుల మృతదేహాలకు ఘన నివాళి
- బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలం లింగ్యతాండ (బలపాల) లో చోటుచేసుకున్న విషాద ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. బాణోత్ అనూషతో పాటు ఆమె ఇద్దరు పిల్లలు కుమారుడు విశాల్ కృష్ణ, కుమార్తె వర్షిణి మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి సత్యవతి రాథోడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కు చేరుకున్న సత్యవతి రాథోడ్.. అనూష, ఆమె ఇద్దరు చిన్నారుల భౌతికకాయాలకు ఘనంగా నివాళులర్పించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కన్నీటి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం అత్యంత విషాదకరమని సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు ఆంగోత్, కురవి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తోట లాలయ్య, రాష్ట్ర యువజన నాయకులు గుగులోత్ రవి నాయక్, బోడ శ్రీను నాయక్, కంచర్లగూడెం సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ గుండ్రతిమడుగులో ఎస్టీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా భూక్యా రవి



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలం స్టేషన్ గుండ్రతిమడుగు గ్రామ పంచాయతీ ఎస్టీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా భూక్యా రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ సూచనల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఎస్టీ సెల్ అధ్యక్షులను నియమించే ప్రక్రియలో భాగంగా ఈ ఎన్నిక నిర్వహించారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా గోపా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్యా రవిని గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా గోపా నాయక్ మాట్లాడుతూ, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారెవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ (డాక్టర్ సెల్) డాక్టర్ వీరన్న నాయక్, మండల నాయకులు గార్లపాటి భారద్వాజ్, గుగులోత్ నగేష్, బానోత్ లక్ష్మణ్, భూక్యా రవి, గణేష్, భూక్యా రమేష్, ఇస్లావత్ రమేష్, మాలోత్ కృష్ణ, లునావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పొలంపల్లి తండాలో సపావట్ సోమ్లికి బీఆర్ఎస్ నేతల నివాళి

**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలంలోని పొలంపల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు సపావట్ రాజు నాయనమ్మ సపావట్ సోమ్లి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్ తదితరులు పొలంపల్లి తండాకు చేరుకుని ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి దుఃఖంలో తామూ భాగస్వాములమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్లగూడెం గ్రామ సర్పంచ్ బానోత్ రమేష్, ఉప సర్పంచ్ బానోత్ గణేష్, స్థానిక సీనియర్ నాయకులు బాదావత్ బాలు నాయక్, హథీరాం నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో దుర్గామాతకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- దేవి నవరాత్రుల సందర్భంగా కురవి యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- భారీగా పాల్గొన్న ప్రజలు, విగ్రహ కమిటీ సభ్యులు



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కురవి మండల కేంద్రంలో కురవి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారిని మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా కురవి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కుమారి బిందు అంగోత్, కురవి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్రీనివాస్, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్, వినోద్, బద్రు, విగ్రహ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఎండలు

- అక్టోబర్‌లోనే భానుడి ప్రతాపం
- మండు వేసవిని తలపిస్తున్న వాతావరణం
- నిప్పుల కొలిమిగా పగలు.. ఉక్కపోతతో రాత్రిళ్లు జనం విలవిల
- సాధారణం కంటే 2–3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు
- 18 జిల్లాలకు ఎల్లో అలెర్ట్
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



తెలంగాణపై భానుడు పంజా విసురుతున్నాడు. వర్షాకాలం ముగిసి చల్లబడాల్సిన వాతావరణం అందుకు పూర్తి భిన్నంగా మండిపోతోంది. అక్టోబర్ నెలలోనే రాష్ట్రాన్ని ఎండలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పగటిపూట బయటకు అడుగుపెట్టాలంటేనే జనం జంకే పరిస్థితి నెలకొంది. సూర్యుడి తీవ్రతకు వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తుండగా.. రాత్రివేళల్లోనూ ఉక్కపోత తప్పడం లేదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటి పరుగులు పెడుతున్నాయి. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో వేడి తీవ్రత గణనీయంగా పెరిగింది. శుక్ర, శనివారాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగింది.

**తేమ తగ్గింది.. వేడి ముదిరింది!**

గాలిలో తేమ శాతం పడిపోవడం వేడి తీవ్రతను మరింత పెంచుతోంది. సాధారణంగా 60–70 శాతం మధ్య ఉండాల్సిన తేమ కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 50 శాతం కంటే దిగువకు పడిపోయింది. హైదరాబాద్‌లో శుక్రవారం తేమ 49 శాతానికి పడిపోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. రామగుండంలో 42 శాతం, హనుమకొండలో 49, మహబూబ్‌నగర్‌లో 51, నిజామాబాద్‌లో 45, నల్గొండలో 45 శాతం తేమ నమోదైంది. తేమ తగ్గిపోవడంతో వాతావరణంలో వేడి ప్రభావం మరింత తీవ్రంగా అనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. మైదాన ప్రాంతాల్లో గాలి కాలుష్యం కూడా వేడి తీవ్రత పెరగడానికి ఒక కారణంగా మారుతోందని పేర్కొంటున్నారు.

**18 జిల్లాల్లో వేడి ముప్పు.**

రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్, ములుగు, నారాయణపేట, జోగులాంబ గద్వాల, జగిత్యాల, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**నైరుతి నిష్క్రమణతో మరింత పొడిబారే వాతావరణం**

మరోవైపు నైరుతి రుతుపవనాలు మరో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ నుంచి పూర్తిగా నిష్క్రమించే అవకాశం ఉంది. రుతుపవనాల నిష్క్రమణతో పొడి వాతావరణం మరింత పెరిగే అవకాశం ఉండటంతో ఉష్ణోగ్రతల ప్రభావం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. వేసవి రావడానికి ఇంకా సమయం ఉన్నా.. అప్పుడే వేసవి సెగలు రాష్ట్రాన్ని తాకుతుండటం కలవరపెడుతోంది. రానున్న రోజుల్లో వేడి తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

## బంచరాయితండ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా జరుపుల కిసాన్ నాయక్

- ఏకగ్రీవ ఎన్నిక.. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని హామీ
- ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ సూచనల మేరకు గ్రామస్థాయిలో కమిటీల నియామకం

**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



కురవి మండలం బాంచరాయి తండా గ్రామ ఎస్టీ సెల్ పార్టీ అధ్యక్షుడిగా జరుపుల కిసాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎస్టీ సెల్ కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేస్తుండగా, అందులో భాగంగా బాంచరాయి తండా గ్రామానికి నూతన అధ్యక్షుడిగా కిసాన్‌ను ఎన్నుకున్నారు. డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. రాంచంద్రు నాయక్ సూచనలు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఎస్టీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుల నియామకం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదివారం బాంచరాయి తండాలో నిర్వహించిన సమావేశంలో జరుపుల కిసాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా గోపా నాయక్ ఆధ్వర్యంలో, బాంచరాయి తండా అధ్యక్షులు లునావత్ విజయ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ఎస్టీ వర్గాలను సంఘటితం చేయడం, ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రటరీ (ఎస్టీ సెల్) డా. వీరన్న నాయక్‌తో పాటు మండల నాయకులు గార్లపాటి భరద్వాజ్, బాధావత్ పుల్య, బాధావత్ రంజిత్, అప్పారావు, భూక్యా మోహన్, లునావత్ శ్రీను, లునావత్ సెట్య, భూక్యా భూపాల్, బానోత్ విజయ్, లునావత్ శంకర్, లునావత్ చందు, బానోత్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

**బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తా. జరుపుల కిసాన్ నాయక్.**

నూతనంగా ఎన్నికైన ఎస్టీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జరుపుల కిసాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్‌కు, జిల్లా, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ఎస్టీ వర్గాల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పల విశాల భారతి:**

దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని నింపారు. అలాగే రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పుల సాయి ప్రకాష్ తల్లి యశోదను పరామర్శించారు. పెద్దమడూరు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి గనుపాక నరసయ్య తండ్రి కొండయ్య, అదే గ్రామానికి చెందిన గనుపాక రవి తల్లి ఐలమ్మ, కడవెండి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్రంరెడ్డి ఇంద్రసేనారెడ్డి, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ తీగల సోమయ్య తల్లి మల్లమ్మ, కొల్కొండ గ్రామానికి చెందిన కొడకండ్ల ఏఎంసీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆయా కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్, జిల్లా నాయకులు తోటకూరి పాండుకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, కిసాన్ సెల్ నాయకుడు గోపు సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల రమేష్, తోటకూరి రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు కొంగరి ఉమేష్, అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ అనూష నర్సింగరావు, రాంబోజిగూడెం సర్పంచ్ ధనలక్ష్మి భాస్కర్, కొల్కొండ గ్రామ శాఖ అధ్యక్షుడు బిసు శ్రీనివాస్, దామెర పెద్దులు, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాకాలో నీటి కటకట

**విశాల భారతి, కొడంగల్**

సీఎం ఇలాకా కొడంగల్‌లో అభివృద్ధి పేరుతో సాగుతున్న పనుల్లో సమన్వయం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ముఖ్యంగా మూడు రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయి అనేక కష్టాలు పడుతున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా సీసీరోడ్లను తవ్వేయడంతో మట్టి, బురదమయమై నడువలేకపోతున్నామని, కొన్ని చోట్ల పైప్‌లైన్లు దెబ్బతిని తాగునీటికి కష్టమవుతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం వీధుల్లో ఇదివరకు వేసిన సీసీరోడ్లను పూర్తిగా తవ్వేశారు. పనులు చేస్తున్న క్రమంలో అక్కడక్కడా మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు తొలగిస్తున్నారు. వాటికి వెంటనే మరమ్మతులు చేయడం లేదు. దీని వల్ల రోజుల తరబడి తాగునీటి సరఫరా నిలిచిపోతున్నది. గాంధీనగర్ వీధిలో పైప్‌లైన్ తెగి మూడు రోజులుగా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభించి దాదాపు ఏడాది గడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడే మిగిలిపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. వీధిలో కనీసంగా బోర్‌పంప్ కూడా లేదని, కనీసం ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా సరఫరా చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయా వార్డుల్లో పనులు వెంటనే పూర్తిచేసి మరో వార్డులో చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండేదని, కానీ కాంట్రాక్టర్ ఉన్న వీధుల్లో పనులు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్టు తెలుస్తున్నది.

## సమాజంలో ఆడపిల్లలపై అపోహలు వద్దు

- యం వి యఫ్ మండల ఇంచార్జి లలిత



**మోతె అక్టోబర్11 విశాల భారతి :** ఆడపిల్లల పై అపోహలు ఎందుకని యం వి యఫ్ మండల ఇంచార్జి వి లలిత అన్నారు ఆదివారం మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం లో ఆడపిల్లల సమా నత్వ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సమాజం లో బాలికల పట్ల అంతులేని అపోహలు నేటికీ ఉన్నాయని అపోహలు అన్నింటిని పటా పంచలు చేసేలా ప్రతి ఆడపిల్ల చదువు తొ పాటు ఆటల్లో పాటల్లో రాణించి తమ శక్తి సమర్థ్యం లను పెంపోందించుకొని మేము ఎందులో తక్కువ కాదని నిరూపణ చేయాలని కోరారు కిషోర బాలికలు చెడు ప్రవర్తన కు అవకాశం లేకుండా ఉచితంగా ఇచ్చే బహుమతులను ఏ ఒక్కరు స్వీకరించవద్దని కోరారు క్రమ శిక్షణ తొ జీవితం లొ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు ఈ కార్యక్రమం లొ అంగన్వాడీ టీచర్ డి పద్మ కమిటీ సభ్యులు పూజిత నందిని గీతాంజలి త్రివేణి భువనేశ్వరి ఆయా లు సునీత ధనమ్మ పాల్గొన్నారు

## జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవం.. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- పాలకుర్తిలో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**జనగామ జిల్లా విశాల భారతి :** జనగామ జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించాయి. పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు పెరిగాయని, సాగునీరు, విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అమలైన రైతుబంధు, రైతుబీమా పథకాలు రైతులకు ఎంతో అండగా నిలిచాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీజిల్ ఇంజిన్లతో తోడి.. చేనుకు తడి



**విశాల భారతి, కరీంనగర్ :** ‘రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవు.. రికార్డు స్థాయిలో డిమాండ్ ఉన్నా.. నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్నాం.. వ్యవసాయానికి 8 నుంచి 9 గంటలు కూడా కరెంట్ లేదన్నది అవాస్తవం’ అని ఈనెల 7న డిప్యూటీ సీఎం, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఇవి. ఈ ప్రకటన చూస్తే ‘నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు’ అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని స్పష్టం అవుతున్నది. రోజుకు నాలుగు గంటలకు మించి కరెంట్ రావడం లేదని, అందులోనూ లో ఓల్టేజీ సరఫరా, 20కిపైగా సార్లు ట్రిప్ (వచ్చుకుంటూ పోవడం) అవుతుందంటూ అన్నదాతలు గగ్గోలు పెడుతుంటే.. సరిదిద్దాల్సిన సర్కార్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నది. దీంతో బావుల్లో నీళ్లున్నా మొదటి మడి దాడటం లేదు. ప్రభుత్వ అసమర్థత కారణంగా వేలాది ఎకరాల్లో వరి పొట్టదశలో ఎండిపోతున్నది. చేతికొచ్చిన పంటలు కండ్లముందే చేజారిపోతుంటే అన్నదాతల గుండెలు అవిసిపోతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఆయిల్ ఇంజిన్ జనరేటర్లు వాడుతున్నారు. దీంతో వాటి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. కేసీఆర్ పాలనలో కనురెప్ప పాటు కూడా కరెంట్ పోలేదని.. కానీ కాంగ్రెస్ పాలనలో కనురెప్పను కూడా వాల్చనీయడం లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి రంగానికి సరఫరా అవుతున్న విద్యుత్తు విషయంలో ప్రభుత్వం చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలో సరఫరా అవుతున్న తీరును పరిశీలించేందుకు ‘నమస్తే తెలంగాణ’ ఓ గ్రామాన్ని యూనిట్‌గా ఎంచుకొని పరిశీలించింది. అక్కడ కండ్లు బైర్లు కమ్మే వాస్తవాలు బయటికి వచ్చాయి. అరకొరగా విద్యుత్తు సరఫరా, పదుల సార్లు ట్రిప్ అవడం, లో ఓల్టేజీతో కాలిపోతున్న మోటర్లు, పంటలు కాపాడుకునేందుకు జనరేటర్ల వినియోగం.. ఇలా అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. అన్నం ఉడికిందా.. లేదా? అని చెప్పడానికి ఒక మెతుకు చాలన్నట్లుగా.. ప్రభుత్వం పనితీరుకు ఈ గ్రామమే ఒక ఉదాహరణ.

## చిన్ననాటి స్నేహితుడికి ఆప్త మిత్రుల చేయూత



**చౌటుప్పల్,విశాల భారతి:** స్నేహానికి వయసుతో సంబంధం లేదని, కష్టకాలంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 198485 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామానికి చెందిన రాచకొండ బ్రహ్మాచారి కేబుల్ టీవీ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెండు నెలల క్రితం అనుకోకుండా పక్షవాతం వచ్చి మంచాన పడ్డారు. ఎన్ని ఆస్పత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోగా ఆర్థిక భారం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు వెంటనే స్పందించి పదవ తరగతి వాట్సాప్ గ్రూపులో విషయాన్ని తెలిపారు. దీంతో గ్రూపులోని మిత్రులు, స్నేహితురాళ్లు సహాయానికి ముందుకు వచ్చారు. అంతేకాకుండా తమ గురువులు పూజ్య శ్రీ పులిపాటి గిరిధర్ రావు, పూజ్య శ్రీ మారుపాక ఆంజనేయులు కూడా తమ విద్యార్థి ఆరోగ్య పరిస్థితికి స్పందించి సహాయ నిధికి తోడ్పడ్డారు. అందరి సమిష్టి కృషితో సుమారు రూ.85,000 ఆర్థిక సాయాన్ని వైద్య సహాయం నిమిత్తం రాచకొండ బ్రహ్మాచారి కుటుంబానికి అందజేశారు. ఈ సత్కారానికి శ్రీకారం చుట్టిన మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ ను, మిగతా శిష్యులను గురువులు అభినందించారు. ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఇదే స్ఫూర్తితో సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఎదులోజు ప్రభాకర్ చారి, ఎదురోదు విశ్వనాథ్, బొల్లోజు భూషణ్, పాశం కృష్ణ, సురకంటి రాజిరెడ్డి, కొంతం జంగారెడ్డి, గోశిక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ ప్రారంభం



**చౌటుప్పల్,విశాల భారతి:** మున్సిపల్ కేంద్రంలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ సంతను మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చౌటుప్పల్ లో గొర్రెల సంతకు సరైన వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వలిగొండ రోడ్డులో శివాలయం పక్కన నూతన వసతులతో గొర్రెల, మేకల మార్కెట్ యార్డ్ ను నిర్మించడం జరిగిందని తెలిపారు. పెంపకందారులు ఈ మార్కెట్ యార్డ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగిల్ విండో చైర్మన్ ఈ ఈదుదుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో గొర్రెలు, మేకల క్రయవిక్రయాలకు వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ నూతన మార్కెట్ యార్డ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పాక చిరంజీవి, ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సహకార యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ, కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాస్, జీఎంపీస్ మండల అధ్యక్షుడు భీమనగోని బాలరాజు, మండల కార్యదర్శి కొండె శ్రీశైలం, మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నారీ వెంకటేశం, నాయకులు గజ్జి పాండు, జనిగల యాదయ్య, బద్దుల వెంకటేశం, గడగోటి జంగయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**చౌటుప్పల్,విశాల భారతి:** భవానీ నగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నుండి 21 బుధవారం వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు దుర్గామాత బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. మొదటి రోజు పూజా కార్యక్రమాన్ని చౌటుప్పల్ పురపాలక చైర్మన్ రమేష్ గౌడ్ దంపతులు, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ అనిత దంపతులు నిర్వహించారు. వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఈదుల మస్తాన్ బాబు, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, పాక చిరంజీవి, కొసనం రాకేష్ రెడ్డి, ధర్మకర్తలు వర్కాల రవి వెన్నెల గౌడ్ దంపతులు, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ శంకర్ నాయక్, బొంగు జంగయ్య గౌడ్, సుర్వి నరసింహా గౌడ్, ఉప్పల కుసుమ కృష్ణ దంపతులు, చింతల కరుణ తిరుమల్ రెడ్డి దంపతులు, కొశనం అనురాధ రామిరెడ్డి దంపతులు, దాచేపల్లి లక్ష్మీ ప్రకాష్ దంపతులు, ప్రముఖ పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఢిల్లీ నిరసనకారులపై కేంద్ర ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఢిల్లీ నిరసనకారులపై కేంద్ర ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఉద్యమకారుల అరెస్టులు, యువత నిర్బంధాలు ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధం
- ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: సీపీఎం నేత ఇ. నర్సింహ



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఢిల్లీలో నిరసన తెలిపిన ఉద్యమకారులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఇ. నర్సింహ అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులను అక్కడికక్కడే అరెస్టు చేయడంతో పాటు, సీపీఎం కేంద్ర కమిటీ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ సహా పలువురిని అరెస్టు చేయడం, యువతను నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ఉద్యమకారులను అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదని నర్సింహ అన్నారు. నిరసన కార్యక్రమానికి హాజరయ్యే వారిని అడ్డుకునేందుకు మెట్రో రైళ్లు, విమాన ప్రయాణ సౌకర్యాలకు ఆటంకాలు కలిగించే విధంగా వ్యవహరించడం తగదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా లక్షలాది మంది యువతను నిర్బంధాలతో నిలువరించడం సాధ్యం కాదని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై తలెత్తిన వివాదాలు, ఓటర్ల హక్కులకు సంబంధించిన ఆందోళనల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రజాస్వామ్య హక్కులను గౌరవించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఇ. నర్సింహ స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గుండె శివకుమార్, జంగయ్య, శివ, మహేష్, అలేటి, కృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

# ఎరుకల జోలికొస్తే ఖబర్దార్

- తాట తీస్తాం — ఎరుకల సంఘం హెచ్చరిక
- "విశాల భారతి" కథనాలకు స్పందన
- నిరుపేద కుటుంబానికి ఎరుకల సంఘం అండ
- 50 ఏళ్లుగా నివాసం ఉంటున్న గుడిసెను కూల్చే ప్రయత్నాలను సహించేది లేదు
- బాధిత కుటుంబానికి భరోసా
- రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి
- బాధితులను భయభ్రాంతులకు గురిచేసే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి
- తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరాస్వామి

**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలంటూ "విశాల భారతి" దినపత్రికలో వరుసగా ప్రచురితమైన కథనాలకు స్పందన లభించింది. మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన నిమ్మశెట్టి వెంకన్న కుటుంబానికి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ప్రతినిధులు అండగా నిలిచారు. శుక్రవారం ప్రచురితమైన కథనంపై స్పందించిన సంఘం నాయకులు శనివారం బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్న "విశాల భారతి" దినపత్రిక యాజమాన్యానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.



**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.**

ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరాస్వామి మాట్లాడుతూ.. ఎరుకల జాతికి చెందిన నిరుపేద కుటుంబాల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిమ్మశెట్టి వెంకన్న కుటుంబం ఒంటరిదనే భావనతో భయభ్రాంతులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని, బాధిత కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంకన్న తండ్రి సుమారు 50 ఏళ్ల క్రితమే గుడిసె వేసుకొని అక్కడ నివాసం ఉంటున్నారని, తమ వాదనకు మద్దతుగా గ్రామ పంచాయతీ ఇంటి పన్ను రసీదు, విద్యుత్ కనెక్షన్, మిషన్ భగీరథ పథకం కింద నల్లా కనెక్షన్ వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధారాలు ఉన్న కుటుంబంపై దౌర్జన్యానికి పాల్పడటం, వారి నివాస స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం తగదని అన్నారు.

**నివాసాల మధ్య బాంబుల పేలుళ్లపై ఆందోళన**

నిబంధనలకు విరుద్ధంగా నివాస గృహాల మధ్య బాంబులు పేల్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై అధికార యంత్రాంగం


09 10.10.2026 శనివారం, హైదరాబాద్ /vishalabharati DISTRICT news WWW.VISHALABHARATI.COM
పేదోడి గుడిసెపై కబ్జా కన్ను

స్పందించాలని వీరాస్వామి డిమాండ్ చేశారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు న్యాయం చేయాలని బాధితుడు నిమ్మశెట్టి వెంకన్న ప్రజావాణి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని భయపెడుతూ ఇంటి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నా వ్యక్తులపై, విచారణలో వాస్తవాలు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించే అంశాలపై విచారణ జరిపి, చట్టప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు.

**దాడులను సహించేది లేదు**

ఇటీవల నిమ్మశెట్టి వెంకన్న కుటుంబానికి మద్దతుగా వచ్చిన వారిపై దాడి జరిగినట్లు వచ్చిన ఆరోపణలను ఎరుకల సంఘం నాయకులు ఖండించారు. న్యాయం కోసం నిలబడే వారిని భయపెట్టడం, దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలి**

రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి నివాస స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని ఎరుకల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇరు పక్షాల వాదనలు, అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించిన తర్వాతే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. విచారణ లేకుండా బాధితులపై అక్రమ కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం బక్కయ్య, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు ఆర్. సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగం మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాగం రామచంద్రు, వార్డు సభ్యుడు రాగం వీరభద్రం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సత్యం, ఉపాధ్యక్షుడు కృష్ణ, అంగడి రవీందర్, నిమ్మశెట్టి మురళి, ఉపేందర్, అంగడి నర్సయ్య, మాజీ వార్డు సభ్యురాలు అంగడి సోమమ్మ, కోటయ్యతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ఆవిర్భావానికి కేసీఆర్‌దే కీర్తి



- ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన కేసీఆర్
- దశాబ్ది వేడుకల్లో బీఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళి
- బేతోలులో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- జిల్లా ఏర్పాటుతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని వెల్లడి

**మహబూబాబాద్ జిల్లా**
**విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

ఏళ్ల తరబడి సాగిన ప్రత్యేక జిల్లా ఆకాంక్షకు కార్యరూపం ఇచ్చి మహబూబాబాద్‌ను నూతన జిల్లాగా ఆవిర్భవింపజేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం బేతోలులో నిర్వహించిన దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 2016 అక్టోబర్ 11న తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మహబూబాబాద్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన చారిత్రక ఘట్టాన్ని నాయకులు గుర్తుచేసుకున్నారు.

**చిరకాల కలకు కేసీఆర్ సర్కార్ సాకారం.**

మహబూబాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల చిరకాల డిమాండ్‌ను నాటి కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చిందని నాయకులు అన్నారు. జిల్లా కేంద్రం అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ పాలన, అధికార యంత్రాంగం మరింత చేరువైందని పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యంతో పాటు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని తెలిపారు.

**జిల్లా ఏర్పాటుతో మారిన పరిపాలనా స్వరూపం.**

ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ శాఖల పరిపాలనా వ్యవస్థ ప్రజలకు చేరువయ్యాయని భూక్య రాంజీ, షేక్ ఖాదర్ బాబా అన్నారు. మహబూబాబాద్ ప్రాంత ప్రజల ఆకాంక్షను గుర్తించి జిల్లా ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు ప్రజలు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటారని తెలిపారు.

**పదేళ్ల ప్రస్థానాన్ని స్మరించుకున్న బీఆర్ఎస్ శ్రేణులు.**

జిల్లా ఆవిర్భావ దశాబ్ది సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం ద్వారా ఆయన సేవలను స్మరించుకున్నామని నాయకులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఆవిర్భావం చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో గద్దపాటి వేణు, ఏర్పుల హుస్సేన్, షేక్ గౌస్, పోలెపొంగు సర్వయ్య, సదన బోయిన శ్రీకాంత్, గుండెపల్లి నవీన్, జింక ఎల్లయ్య, ఆదిముల ప్రతాప్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా.. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు!

- గతంలో ఓటు ఉన్నా.. ఈసారి మళ్లీ నమోదు తప్పనిసరి
- నవంబర్ 6లోగా అర్హులంతా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి
- ప్రతి ఓటూ కీలకమే.. పట్టభద్రులు చైతన్యంతో ముందుకు రావాలి
- టీపీసీసీ డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్న నాయక్

**మహబూబాబాద్ జిల్లా**
**విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డాక్టర్ సెల్ నాయకులు డాక్టర్ వీరన్న నాయక్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు ఉన్నప్పటికీ నిర్లక్ష్యం కారణంగా ఒక్క పట్టభద్రుడు కూడా ఎన్నికల్లో తన హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోకూడదని ఆయన స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాను ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా రూపొందిస్తారని తెలిపారు. గతంలో ఓటు ఉన్నవారు కూడా ఈసారి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఓటు నమోదుకు నవంబర్ 6, 2026 చివరి గడువు అని, ఆలోగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తన పేరును నమోదు చేసుకోవాలని కోరారు. "ఓటు మన హక్కు. కానీ ఓటర్ల జాబితాలో పేరు లేకుంటే ఆ హక్కును వినియోగించుకోలేం. అందుకే అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలి" అని డాక్టర్ వీరన్న నాయక్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తమ ప్రతినిధిని ఎన్నుకోవడం ద్వారా పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వైద్య విద్య పూర్తి చేసిన వైద్యులు, వివిధ డిగ్రీలు పూర్తి చేసిన యువత, ఉద్యోగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు నమోదైందనే కారణంతో ఈసారి నిర్లక్ష్యం చేయరాదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎన్నికకు కొత్తగా పట్టభద్రుల ఓటర్ల జాబితా రూపొందించే నేపథ్యంలో పాత ఓటు ఆధారంగా సరిపోతుందని భావించకుండా మళ్లీ నమోదు చేసుకోవడం అత్యవసరమని తెలిపారు. పట్టభద్రులకు ఓటు నమోదు విషయంలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ శ్రేణులు, డాక్టర్ సెల్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అర్హులైన తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులను చైతన్యపరిచి ఓటు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. "ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకూ విలువ ఉంది.

## రిపోర్టర్ దేవన్న తండ్రిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కురవి మండలం బంచరాయితండా గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు, విశాల భారతి దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బానోత్ దేవన్న తండ్రి బానోత్ సక్రం (65) ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైన బానోత్ సక్రం మహబూబాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు ప్రస్తుతం స్వగ్రామం బంచరాయితండాలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కురవి మండలంలో పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ ధరావత్ వీరన్న, కురవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపా, మండల నాయకులు బాదావత్ రంజిత్ నాయక్ లు బంచరాయితండాకు చేరుకున్నారు. సక్రం ఆరోగ్య పరిస్థితిని, తీసుకుంటున్న మందులు, చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బానోత్ సక్రం త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా తమకు తెలియజేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బంచరాయితండా వార్డు సభ్యులు బానోత్ విజయ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సెట్టి, విజయ్, మోహన్, కిషన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రియకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కన్నీటి నివాళి

- మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి
- సుప్రియ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** అమెరికాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దారం సుప్రియ భౌతికకాయం ఆదివారం మహబూబాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు. సుప్రియ మృతదేహాన్ని చూసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుప్రియ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం సుప్రియ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి బిందు అంగోత్, మహబూబాబాద్ పట్టణ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గద్దె రవి, 35వ వార్డు కౌన్సిలర్ నీరజ రవి, బొడ శ్రీను, కొదుమూరి శంకర్ లింగం, కొదుమూరి సురేష్ తదితరులు పాల్గొని సుప్రియకు ఘన నివాళులర్పించారు.

## పెద్ద అంబర్‌పేట్‌లో బీఆర్ఎస్ నేత మహమ్మద్ ఇర్ఫాన్ జన్మదిన వేడుకలు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** పెద్ద అంబర్‌పేట్ 52వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తనపై చూపిన ప్రేమాభిమానాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయని అన్నారు. వారి ఆదరాభిమానాలు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే, డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఇర్ఫాన్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రజాసేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ అభివృద్ధికి సమష్టిగా ముందుకు సాగుతానని వెల్లడించారు. ఈ జన్మదిన వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహమ్మద్ ఇర్ఫాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మాయ మాటలు నమ్మొద్దు.. మీడియా ఎప్పుడూ ప్రజా పక్షమే..

- డంపుయార్డు 100వ రోజు కార్యక్రమంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు కేపీ
- సిద్దాపూర్ గ్రామస్తులకు మీడియా తరపున సంఘీభావం తెలిపిన కేపి
- చివరిదాకా అండగా ఉంటామని హామీ
- మద్దతు తెలియజేసిన ఫెడరేషన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, తదితరులు




**విశాల భారతి,షాద్ నగర్:**

ఎవరో చెప్పే మాయ మాటలు నమ్మకండి.. ఎవరో ఒకరిద్దరిని చూసి మీడియాను మొత్తం అపార్థం చేసుకోకండి.. మీడియా ఎప్పుడూ మీ పక్షానే ప్రజల పక్షాననే ఉంటుంది.. మీడియాను వాడుకోవడం కూడా మీ హక్కే.. మీ పోరాటానికి నిరంతరం అండగా ఉంటాం.. అని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా(కేపీ) అన్నారు. సిద్దాపూర్ లో డంప్ యార్డుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం 100 వ రోజుకు చేరిన నేపథ్యంలో కెపి జర్నలిస్టు బృందంతో కలిసి వారికి కండువాలు కప్పి, పూలమాలలు వేసి మీడియా తరపున రిలే నిరాహార దీక్షలకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ డంప్ యార్డ్ పోరాటంలో మీడియాను కూడా భాగస్వాములను చేయడం సంతోషాన్ని ఇచ్చిందని, అక్షర రూపేనా పూర్తిస్థాయిలో తమ సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు.డంపు యార్డుకు సంబంధించి ఇప్పటికే అనేక వార్తలు, కథనాలు ప్రచురించామని గుర్తు చేశారు. సమస్య పరిష్కారానికి నోచుకోక ఆశలు సన్నగిల్లుతున్న గ్రామస్తులు తమ పోరాటాన్ని ఆపకపోగా, మరింత ఉధృతం చేయడం మంచి పరిణామం అన్నారు.ఈ సమస్యను ఎంత జటిలం చేసుకుంటే అంత ప్రభుత్వానికే నష్టం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.మేము వార్త రాయలేకపోయినా,సరైన రీతిగా స్పందించకపోయినా ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని అన్నారు.మేము ప్రజలకు మాత్రమే సారదులుగా, వారధులుగా ఉంటామని నాయకులకు కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు కూడా ప్రజలకు వారధిగా ఉండి ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. జర్నలిస్టులు కూడా ప్రజల సేవకులేనని గుర్తించాలని కోరారు. మీడియా విషయంలో ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. మీ కష్టం అందరికీ కనిపించాలంటే ఆందోళనను మండల కేంద్రాలు లేదా నియోజకవర్గ కేంద్రాలలో మొదలు పెట్టాలని సూచించారు. ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ముందుకు కదిలించాలని, మీడియా అండగా నిలబడతామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీలు ముందుకు వచ్చి ఈ విషయంలో ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కాదు ఇలాంటి సమయంలో కూడా నాయకులు ముందుకు రావాలని ఆయన కోరారు. రాజీ లేకుండా పోరాటం చేస్తున్న సిద్దాపూర్, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని వెల్లడించారు.

**మీడియా తీరు అభినందనీయం: ప్రొఫెసర్ సతీష్**

సాధారణంగా మీడియా వార్తలకు కవరేజ్ ఇచ్చి చేతులు దులుపుకుంటారు. కానీ ఇక్కడ డంప్ యార్డ్ సమస్యపై మీడియా కూడా ప్రత్యక్షంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇది మొదటిసారిగా ప్రజా ఉద్యమాలలో చూస్తున్నానని అన్నారు. మీడియా ప్రతినిధుల విధులకు ఆటంకం కల్పించకుండా వారి వృత్తి వారిని చేసుకోనివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ పోరాటానికి వచ్చిన మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు. జర్నలిస్టు కేపీతోపాటు టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా నాయకుడు భవాని వేణుగోపాల్, అసెంబ్లీ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, హరి జీవన్, రంగనాథ్, శరత్, సాయికుమార్ రెడ్డి, విష్ణు మధుసూదన్, శ్రీనివాస్ గౌడ్, విష్ణు, జేఏసీ నేతలు మినపక ప్రభాకర్ రాంబల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కోర్సుల మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

- ఈ నెల 14, 15 తేదీల్లో రెగ్యులర్ కోటా.. 16న ప్రత్యేక కోటా సీట్లకు కౌన్సెలింగ్




**రాజేంద్రనగర్, విశాల భారతి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ విద్యా కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ వెల్లడించారు. రెగ్యులర్ కోటాలోని బీఎస్సీ (ఆనర్స్) వ్యవసాయం, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి మూడో విడత కౌన్సెలింగ్‌ను ఈ నెల 14వ తేదీ బుధవారం, 15వ తేదీ గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక కోటాలో మిగిలిన బీఎస్సీ (ఆనర్స్) వ్యవసాయం, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల సీట్ల భర్తీకి ఈ నెల 16వ తేదీ శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు కౌన్సెలింగ్ ప్రక్రియలు రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరుగుతాయని రిజిస్ట్రార్ వివరించారు. సీట్ల వివరాలు, ఫీజులు, కౌన్సెలింగ్‌కు హాజరయ్యే సమయంలో తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.pjtau.edu.in ద్వారా తెలుసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. వ్యవసాయ విద్యలో ప్రవేశం పొందాలనుకునే అర్హులైన విద్యార్థులకు ఈ కౌన్సెలింగ్ ద్వారా మరో అవకాశం లభించనుంది. కాబట్టి అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ముందుగానే పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన, సీట్ల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే కౌన్సెలింగ్‌కు హాజరయ్యే ముందు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న తాజా సమాచారాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. నిర్ణీత తేదీల్లో కౌన్సెలింగ్‌కు హాజరై, వ్యవసాయ విద్యా కోర్సుల్లో ప్రవేశ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ సూచించారు.

# కుంట్లూర్‌లో నవరాత్రి శోభ.. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద అంబర్‌పేట్ 52వ డివిజన్ కుంట్లూర్‌లో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించిన అమ్మవారిని పెద్ద అంబర్‌పేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ చెవుల చిరంజీవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుప్రసేనా రెడ్డి, యువజన సంఘం సభ్యుడు ఉపేందర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. కుంట్లూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలె

**బీసీ కులా సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**



**ముషీరాబాద్,విశాల భారతి:** యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఉపాధి కల్పించాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి సూచించారు. ఆదివారం నాగారం సత్యనారాయణ కాలనీలో వల్లబోజు బ్రహ్మాచారి, లత నేతృత్వంలో నెలకొల్పిన మహాలక్ష్మి జూలరీ షాప్ 1 గ్రామ్ గోల్డ్ సిల్వర్ షాప్ ను ముఖ్యఅతిథిగా కుందారం గణేష్ చారి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కు అనుగుణంగా నూతన టెక్నాలజీతో షోరూమ్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగం కోసం పరిగెత్తకుండా మేధస్సుకు పని పెట్టి స్వతహాగా కంపెనీలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉద్యోగం కోసం కాకుండా ఉపాధి కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లబోజు నరసింహ చారి, ఓంకారా చారి, నరేందర్, చంద్రమౌళి, సిద్ధాచారి, ఎడ్ల మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలి

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి – ఎరుకల మల్లేష్ గౌడ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని బీజేపీ బైరామల్‌గూడ డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బైరామల్‌గూడ డివిజన్ (హస్తినాపురం) పరిధిలోని జెడ్పీ రోడ్డులో ఉన్న రాజిశెట్టి నగర్ కాలనీ, సత్యదేవ్ ఎంక్లేవ్‌లలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే అర్హులైన పట్టభద్రులు ముందుగా ఓటర్లుగా నమోదు కావడం ముఖ్యమన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా చొరవ చూపాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, దానిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జెడ్పీ రోడ్డులోని రాజిశెట్టి నగర్ కాలనీలో అధ్యక్షుడు వెంకటేష్, కమిటీ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, నరసింహ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులతో కలిసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా సత్యదేవ్ ఎంక్లేవ్‌లో కాలనీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యుడు అశోక్ తదితరులతో కలిసి పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు బొగ్గుల మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, డివిజన్ ఉపాధ్యక్షుడు కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.

# బీసీ సమాజానికి సేవలు అందిస్తున్న కుందారం గణేష్ చారి: బర్త్డే విషెస్ చెప్పిన జాజుల



**ముషీరాబాద్,విశాల భారతి:** మూడు దశాబ్దాలుగా బీసీ సమాజానికి సేవలు అందిస్తూ జాతి సమస్యల పరిష్కారం బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. గణేష్ చారి జన్మదినం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మ, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, శేఖర్ సాగర, భాస్కర్, తాటికొండ శ్రీనివాస్ చారి, జై శ్రీ,, ఇందిరమ్మ, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తో కలిసి వెళ్ళి గణేష్ చారి ని కలిసి శాలువాతో సత్కరించి 63వ బర్త్డే విషెస్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మలు లేనిది బీసీ సంఘం లేదని బీసీ సమాజానికి గణేష్ చారి ఆదర్శంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మూడు దశాబ్దాలుగా పదిమంది ముఖ్యమంత్రులతో మాట్లాడారని, సమస్య పరిష్కారం కాకపోతే మడమ తిప్పకుండా పోరాటం చేశారని గుర్తు చేశారు. విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ఆయన చేసిన పోరాటాలు ఎంతో ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూసీ సుందరీకరణ పేరుతో అదనపు భూసేకరణ వద్దు



- బఫర్ జోన్ వరకే భూములు తీసుకోవాలి
- మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బండ్లగూడ జాగీర్ వాసులు

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

మూసీ సుందరీకరణ పేరుతో బఫర్ జోన్ పరిధిని దాటి అదనంగా భూములు సేకరించడాన్ని నిలిపివేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం ఉదయం ఆయన అధికారిక నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిశారు. బండ్లగూడ జాగీర్‌లోని దర్గా కాలేజ్ పరిసర ప్రాంతాలకు చెందిన భూములు కోల్పోయే బాధిత నివాసితులు ఎమ్మెల్యే వెంట వెళ్లి మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పనుల పేరుతో బఫర్ జోన్ పరిమితిని దాటి సుమారు 500 మీటర్ల వరకు భూములను సేకరించాలనే ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ నివాసాలు, భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మూసీ సుందరీకరణకు అవసరమైన మేరకే, బఫర్ జోన్ పరిధిలోనే భూసేకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బఫర్ జోన్ వెలుపల ఉన్న భూములను ఇతర అభివృద్ధి పనులకు లేదా హోటళ్ల నిర్మాణాలకు సేకరించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదనపు భూసేకరణ వల్ల స్థానిక ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, వారి జీవనాధారానికి ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు, నివాసాలు కాపాడేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేటప్పుడు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. మూసీ సుందరీకరణకు తాము అడ్డంకి కాదని, అయితే అవసరానికి మించి భూముల సేకరణతో స్థానిక ప్రజలకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత మంత్రుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. బండ్లగూడ జాగీర్ వాసుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అదనపు భూసేకరణ ప్రతిపాదనను పునఃపరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్‌బాబును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



- పెంజర్ల గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీకి ఝలక్
- మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గులాబీ పార్టీలో చేరిన నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**విశాల భారతి,షాద్ నగర్ :**

కాంగ్రెస్,బీజేపీ విధానాలు నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,వన్నం రవితో పాటు 54 మందికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తల బలమని,మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ పార్టీలోకి రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నీ మరింత బలోపేతం చేయాలని,రాష్ట్రంలో మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు..

# భవాని మాత అనుగ్రహంతో ప్రజలందరికి మంచి జరగాలి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- ఏలికట్ట భవానీ మాత ఆలయంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



**విశాల భారతి, షాద్ నగర్:**

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లికట్ట గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శ్రీ అంబా భవానీ మాత ఆలయాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో వెలిసిన దేవికి ఆయన ప్రత్యేక అభిషేకం,పూజలు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,చారిత్రక మరియు ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన ఎల్లికట్ట భవానీ మాత క్షేత్రాన్ని దేవి నవరాత్రుల వేళ దర్శించుకోవడం ఎంతో సంతోషకరమని,ఆ జగన్మాత భవానీ దేవి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ అంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి పోటెత్తుతున్న భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన అభినందించారు.

# దివ్యసాకేత క్షేత్రంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- తొలిరోజు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం



**రాజేంద్రనగర్, విశాల భారతి :** దివ్యసాకేత క్షేత్రం, సమతామూర్తి ప్రాంగణంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన ఆదివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. విశేష అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది. ఈ సందర్భంగా సమతామూర్తి ప్రాంగణంలో శ్రీయాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, శాస్త్రోక్త పూజా కార్యక్రమాల మధ్య చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో యాగ కార్యక్రమం జరిగింది. యాగం సందర్భంగా ప్రాంగణమంతా వేదమంత్రాల నాదంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అదేవిధంగా చిత్తా నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సాకేత రామచంద్రస్వామివారికి ప్రత్యేక అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. శరన్నవరాత్రుల తొలిరోజే అమ్మవారి విశేష అలంకరణ, శ్రీయాగం, శ్రీ సాకేత రామచంద్రస్వామివారి ప్రత్యేక అభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో దివ్యసాకేత క్షేత్రం ఆధ్యాత్మిక వైభవంతో కళకళలాడింది. రానున్న రోజుల్లోనూ నవరాత్రి ఉత్సవాలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొనసాగనున్నాయి.

# విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఉచిత యోగ సాధన శిబిరం ప్రారంభం




**రాజేంద్రనగర్, విశాల భారతి :** బండ్లగూడ జాగీర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం - శ్రీ శారదాధామంలో పూర్వ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత యోగ సాధన శిబిరాన్ని ప్రారంభించారు. విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి మాన్యశ్రీ లింగం సుధాకర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగం సుధాకర రెడ్డి మాట్లాడుతూ.. శిశు మందిరాలు విద్యారంగంలో విద్యార్థుల సమగ్ర వికాసానికి విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. విద్యతో పాటు యోగ, సంగీతం వంటి అంశాలను బోధిస్తూ విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతే లక్ష్యంగా శిశు మందిరాలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని వివరించారు. దసరా సెలవులను పురస్కరించుకొని పూర్వ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత యోగ శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. యోగ సాధనను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరానికి యోగ శిక్షకుడిగా వ్యవహరిస్తున్న చక్రవర్తి గారు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం - శ్రీ శారదాధామం పోషకులుగా ఉండటం ప్రత్యేకతగా నిలిచింది. పూర్వ విద్యార్థి పరిషత్ తెలంగాణ ప్రాంత సంయోజకులు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాత్మక కార్యక్రమాలను పరిషత్ నిర్వహిస్తోందని తెలిపారు. గత వారంలో అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. శిశు మందిరాల్లో విద్యార్థులకు అందించే సంస్కారాలను సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. విద్యార్థులు, యువతతో పాటు సమాజంలోని ప్రజలందరికీ ఆరోగ్యం, సంస్కారం, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పరిషత్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెంకట రాఘవ, కిరణ్, అశోక్, రవీంద్ర రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా కాలనీ సమస్యలను పరిష్కరించుకుందాం

**టాస్క్ నూతన కమిటీ వెల్లడి**



**ముషీరాబాద్,విశాల భారతి:** కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా కృషి చేసి పరిష్కరించుకుందామని టాస్క్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షురాలు మంజుల సాగర్ కోరారు.. ఆదివారం టాస్క్ పార్కులో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంలో కాలనీ సమస్యలపై చర్చించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలకోసారి కమిటీ ఎన్నికలు నిర్వహించే సంప్రదాయంలో భాగంగా ఇటీవల తనను అధ్యక్షురాలుగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. స్ట్రీట్ నంబర్ 2 నుంచి 19 వరకు పరిధిలోని కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. కాలనీలో వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర సమస్యల పరిష్కారానికి ఇప్పటికే జీహెచ్ఎంసీ, పోలీసు శాఖకు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. కాలనీలోని నాలుగు పార్కుల అభివృద్ధికి సంబంధించి పనులు ప్రక్రియలో ఉన్నాయని వెల్లడించారు. కమిటీ సభ్యుల సహకారంతో కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే పద్మారావు, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి లు కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో సమస్యల పరిష్కారానికి ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.కాలనీలో ఎక్కడైనా వీధి దీపాలు, డ్రైనేజీ, రహదారులు లేదా ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నివాసితులకు సూచించారు. సమస్యలపై సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.కాలనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కమిటీ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, హుస్సేనీ, వీరన్న, దస్తగిరి, ఖలీద్, విజయ్ కుమార్, రాజు, హనుమాన్, రాజనర్సింహ, రాజా విమల్, సమీర్, శ్రీనివాస్, రవీంద్ర, ముజాహిల్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రోలింగ్‌ను పట్టించుకుంటే ముందుకు సాగలేం!

సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను పట్టించుకుంటూ పోతే జీవితంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేమని బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ అన్నారు. ఇతరులు ఏమనుకుంటారోనని ప్రతి విషయంలోనూ ఆలోచించడం మానసికంగా అలసటకు గురిచేస్తుందని పేర్కొన్నారు. లండన్‌లో తన బ్యూటీ బ్రాండ్ కే బ్యూటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని, ఇతరుల అభిప్రాయాల కంటే మనపై మనకు నమ్మకం ఉండటం ముఖ్యమని కత్రినా అభిప్రాయపడ్డారు. తనపై వచ్చిన ప్రతి విమర్శను పట్టించుకుని ఉంటే భయంతో ముందడుగు వేయలేకపోయేదాన్నని అన్నారు. ప్రజల ప్రశంసలు ఎప్పుడూ ఒకేలా ఉండవని, కష్టకాలంలోనూ మనల్ని మనం నమ్ముకోవాలని సూచించారు. ఇటీవల ముంబైలో జరిగిన అంబానీ కుటుంబ గణేశ్ చతుర్థి వేడుకలకు భర్త విక్కీ కౌశల్‌తో కలిసి కత్రినా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆమె శారీరక రూపం, బరువుపై కొందరు నెటిజన్లు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. కత్రినా, విక్కీ దంపతులకు 2025 నవంబర్‌లో కుమారుడు జన్మించిన విషయం తెలిసిందే. ప్రసవం తర్వాత మహిళల రూపంపై అనవసరమైన అంచనాలు పెట్టడం, వారిని విమర్శించడం సరికాదంటూ పలువురు స్పందించారు. తాజా కార్యక్రమంలో కత్రినా ఈ వివాదంపై నేరుగా మాట్లాడకపోయినా, ఇతరుల అభిప్రాయాల కోసం మన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదన్న ఆమె మాటలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.